
# కాలేజి జీవితం



రచన : "స్వాతి"

శ్రావి మేము బి.యస్సీ. మొదటి సంవత్సరం చదువుతున్న రోజులు__

మేము ఇంటర్ చదివినప్పుడు కో-ఎద్యుకేషన్ లేదు. కాని__ఇప్పుడు వుంది కదా! అని సంతోషపడే వాళ్ళం. కాని కొద్ది రోజులకే ఆ సంతోషం లేకుండా పోయింది.

మొదటి నెలంతా, క్రొత్త క్రొత్తగా వుండేది. నెల రోజుల్లో అందరం ఒకరికొకరము పరిచయం అయ్యాము.

ఈ నెల రోజులు చెప్పుకోతగ్గ విశేషాలు లేవు. ఆ తరువాత అందరికి నిక్ నేమ్‌లు పెట్టడం, ఏడిపించడం ప్రారంభమైంది.

మొదలుగా మా లెక్చరర్ల గురించి తెలుసుకుందాం.

మొదలుగా మా బాటనీ లెక్చరర్ గురించి తెలుసుకుందాం. ఆయన పేరు రాఘవ రావు. ఆయన నిక్ నేమ్ 'పాలోమి' ఆయన కా పేరు రావడానికి కారణం__ ఆయన లెస్సన్ చెప్పేటప్పుడు, ఎప్పుడూ 'పాలోమి' 'పాలోమి' అనేవారు. ఒక సారి మా మిత్రుడు లెక్కపెడితే వందయాభై సార్లు అంటాడని తేలింది, ఒక పీరియడుకు. అప్పటినుంచి అతన్ని 'పాలోమి' అని పిలవడం మాకు అలవాటైంది.

*　　*　　*

మా జువాలజి లెక్చరర్ పేరు నరేంద్రచారీ. కాని __మేమందరం 'చారీ సార్' 'చారీ సార్' అనే వాళ్ళం. అతనికి వేరే నిక్ నేమ్ లేదు. మాకు లెస్సన్ బోరుగా అనిపించినపుడు 'చాలు సార్' అనేదానికి బదులుగా 'చారీ సార్' అని తొందరగా అనేవాళ్ళం.

ఒక సారి మా జువాలజీ లెక్చరర్, మేము బాగా అల్లరి చేస్తుంటే ఇలా అన్నారు__

"మా పెంద్రసంతా బాగుగా చదువలేదు, అందుకే వాళ్ళు ఎం. ఎస్.సి. చెయ్యలేక పొయ్యారు. ఇప్పుడు వాళ్ళు బాధపడ్తూ నాతో, అంటుంటారు__ మేం కూడ అల్లరిగా వుండక, నీలాగే బాగా చదివినట్లైతే, లెక్చరర్లం అయ్యేవాళ్ళం కదా!" అని అన్నారు మా చారీ సార్ గారు.

అప్పుడే మా మిత్రుడొకడు అందరికి వినపడేలా__

"అబ్బో! ఇదో పెద్ద ఉద్యోగ మనుకుంటున్నావేమొ!" అని అన్నాడు.

అప్పుడు ఆ లెక్చరర్ మొఖం చూస్తే జాలేసింది మాకు. అప్పటినుంచి మా జువాలజి లెక్చరర్ మాకు నీతులు చెప్పడం మానేశారు.

*　　*　　*

ఇక మా కెమిస్ట్రీ లెక్చరర్ పేరు మాధవ రావు. ఆయన నిక్ నేమ్ 'కంపన్న' అతని కా పేరు రావడానికి కారణము__అతని నోరు కంపువాసన వచ్చేది. అందుకని మేము ఆయనకు 'కంపన్న' అని పేరు పెట్టాం.

మా ఇంగ్లీష్ లెక్చరర్ పేరు ఖయ్యూాం. అతను ఎప్పుడూ తెల్లబట్టలు వేసుకొని వచ్చేవాడు. అందుకని అతన్ని 'పాల్' (టినోపాల్) అనేవాళ్ళం.

'పాల్' గారు అలా వెళ్ళుతుంటె, అతని వెనుక నుండి మేము ఈ విదంగా అనేవాళ్ళం__

"కుక్కను తంతె ఏమంటుందిరా!" అని ఒకడు అంటే, ఇంకొకడు__

"ఖయ్యూాం, ఖయ్యూాం (కుయ్యో, కుయ్యోకు బదులుగా) అని అంటుందిరా" అనేవాడు.

ఇక మా తెలుగు లెక్చరర్ గురించి—

అతని పేరు అప్పయ్యశాస్త్రి. కాని—మేమందరం ముద్దుగా 'తాత' అని పిలిచేవాళ్ళం.

'తాత' పీరియడ్ చివరకు వుండేది. అయినా, క్లాస్ నిండా స్టూడెంట్స్ వుండేవాళ్ళు.

'తాత' క్లాసంటే అందరికి చాల ఇష్టం ఎంచక్కా మాట్లాడుకోవచ్చని...

* * *

మా క్లాసులో పన్నాలుగురు ఆడవాళ్ళు వుండేవారు. వాంట్లో చాల అందంగా వున్నవాళ్ళు ఐదుగురే!.

లెక్చరర్స్ ఏదన్నా ప్రశ్నలు అడుగుతే మనం చెప్పక ఆడవాళ్ళు చెప్పితే, బాగుండదని అందరం ఏ రోజు లెస్సన్ ఆ రోజే చదువుకొని వచ్చేవాళ్ళం. వాళ్ళకు మాకు పోటిగా వుండేది.

కాని—

ఆ పోటి కొద్ది నెలలకే లేకుండా పోయింది. అప్పుడే వుమెన్స్ కాలేజి ప్రారంభం కావడం—వాళ్ళంతా వెళ్ళిపోవడం జరిగింది.

వాళ్ళు వున్నప్పుడు అందరం నీటుగా తయారయి. బాగుగా చదువుకొని వచ్చేవాళ్ళం. ఆ తరువాత అలా రాలేకపొయ్యాం.

మొదటి సంవత్సరంలో పరీక్షలు లేవు.

ఈ విధంగా మా ఫస్టియర్ గడిచిపోయింది.

* * *

అవి మేము రెండవ సంవత్సరంలో ప్రవేశించిన రోజులు.

మా స్నేహితులంతా, కాలేజికి సరిగా రావటం లేదు. వచ్చినా అంత బాగా చదవటం లేదు. కో-ఎద్యుకేషన్ వుంటే బాగుండేది. వాళ్ళకు, మాకు పోటీగా వుండేది. అందరం బాగుగా చదివేవాళ్ళం. కాని—మాకా అదృష్టం లేకుండాపోయింది.

ఇక, మాలో మేమే నిక్‌నేమ్‌లు పెట్టుకోవడం మొదలైంది.

మా మిత్రుడు ఆంజనేయులి నిక్‌నేమ్ 'జంగం' వాని కాపేరు రావడానికి కారణం—వాడు ఎప్పుడూ

Grams : "SHIVAJITEX" Phone : 23616

ఎల్లప్పుడూమీనమ్మికకుపాత్రమైన "శివాజి" గుర్తు గలటవల్సునే వాడండి




టవల్స్.. బెడ్‌షీట్స్.. నేప్‌కిన్స్.. కేన్వాసింగ్‌క్లాత్

T. MARIMUTHU

Handloom Weaving Factory

SELLUR, MADURAI-625002

టి. మారిముత్తు

హేండ్‌లూమ్ వీవింగ్ ఫ్యాక్టరి,

సెల్లూర్ : : మధురై-62500

ఆ వీధీ, ఈ వీధీ, తిరిగేవాడు. జంగంవాడు అలాగే తిరుగుతాడు కదా! అందుకే వాని కా పేరు పెట్టడం జరిగింది.

ఇక రవిందర్ గురించి—రవిందర్ చాల బక్కగా, ఎత్తుగా వుంటాడు. మరియు అతని మెడ కొంచం పొడవునా వుండేది. అందుకని అతనికి—జరాఫీ అని పేరు పెట్టడం జరిగింది.

ఇంకొక మిత్రుని గురించి—వాడి పేరు సుభాష్ బాబు. వాని నిక్ నేమ్ 'డాడీ' వాడు చాల లావుగా ఎత్తుగా వుండేవాడు.

మా క్లాస్‌లో శోబన్ బాబు అని ఒకడు వుండేవాడు. వాడు బన్ లాగా వుండేవాడు. అందుకని వాన్ని 'బన్ బాబు' అని ముద్దుగా పిలిచేవాళ్ళం.

ఇక, ఆఖరిగా మా చంద్రశేఖర్ గురించి—విట్టీ ఫెల్లో చంద్రశేఖర్. ఎప్పుడూ అందర్ని నవ్విస్తూ, నవ్వుతూ వుండేవాడు, వాడికి నిక్ నేమ్ ఎవరూ పెట్ట లేదు. వాడే మా అందరికి నిక్ నేమ్ లు పెట్టాడు.

ఒక రోజు 'పాలోమి' గారు లెస్సన్ చెప్పుతున్నారు. లెస్సన్ చాల ఇంట్రెస్టింగ్ గా సాగుతుంది. అప్పుడే ఎవరో తుమ్ము తుమ్మారు.

అప్పుడు—

"సర్ది అయిందా! విక్స్ వెపోరబ్ వాడండి" అన్నాడు చంద్రశేఖర్.

అప్పుడు క్లాసంతా గొల్లుమన్నారు.

ఇంకొక సారి కొన్ని మక్క విత్తులు తీసుకొచ్చాడు. నలుగురు మిత్రులతో కలిసి చంద్రశేఖర్, ఒక్కొక్క స్టూడెంట్ దగ్గరకు వెళ్ళి "నీకు టాన్సిల్స్ వున్నాయా!" అంటూ నోరు తెరిపించేవాడు. అప్పుడు ఒకడు కొన్ని మక్క విత్తులు తీసి వారి నోట్లో వేసేవాడు.

ఏమో వేశాడు అనుకొని అతను నోట్లోంచి ంచెసేవాడు.

అప్పుడు అందరు నవ్వేవారు.

ఈ విధంగా ఆట పాటలతో ఆరు మాసాలు గడిచిపోయాయి. జనవరి నెల వచ్చేసింది.

అందరం ఇంగ్లీష్, తెలుగు పరీక్షలకు ప్రిపేరు అయ్యాం.

పరీక్షలు అయిపోయాయి.

ఈ విధంగా ఆట పాటలతో రెండవ సంవత్సరం గడిచిపోయింది.

* * *

థర్డ్ ఇయర్ లో ప్రవేశించాం.

క్రొత్తగా ఇద్దరు మేడమ్‌లు వచ్చారు. ఒకరు బాటనీకి మరొకరు జువాలజికి.

వాళ్ళు క్లాసులో ప్రశ్నలు అడిగేవారు మమ్ముల్ని. అందుకని అందరం ఏ రోజు, లెస్సన్ ఆ రోజే చదువుకొని వెళ్ళేవాళ్ళం.

ఫస్టియర్, సెకండియర్ లో వారానికి మూడు ప్రాక్టికల్స్ అయితే, ఫైనలియర్‌లో వారానికి ఆరు ప్రాక్టికల్స్. ప్రాక్టికల్స్ అంటె చాలా గమ్మత్తు అనిపించేది, కాని—

Tel.: Export Phone: 21443

ఏనుగు బ్రాండ్

CARNATAKA KNITTING COMPANY
INDIA
CKC

"సి. కె. సి." బనియన్లు
ధరించుటకు హాయినిచ్చును.
అన్ని చోట్ల దొరుకును.

: తయారించువారు :

The Carnataka Knitting Co.
Post Box No. 252
TIRUPUR - 638602.

## శుభవార్త!!
## "ఎస్" బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్సు ఎ. హబీబుర్ రహమాన్ అండ్ సన్సు గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి ఔతున్నాయి. అంతేకాదు. అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్, బెల్జియమ్, సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాల లోకూడా వీటిని ప్రవేశ పెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టెవంటి పాకెట్‌లో క్రొత్త రూపు, అందచందాలుకూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మకం ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.


కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ అంటే బోరు కొట్టేది. ఎందుకంటె ఆఖరు పీరియడ్స్‌లో వుండేవి, మరియు మూడు గంటలు నిలబడి ప్రాక్టికల్స్ చెయ్యాలి.

ఒక సారి మేమందరం ఆల్గీ కలెక్షన్ కని దగ్గరలో వున్న ఒక పల్లెటూరు వెళ్ళాము. కలెక్షన్ తక్కువైనా, సరదాగా తిరగడం ఎక్కువ. కో-ఎజుకేషన్ వుంటె ఇంకా సరదగా వుండేది కదా! అని అనుకునేవాళ్ళం.

మా క్లాస్‌లో ముగ్గురు సింగర్సు వుండేవాళ్ళు. అలా ప్లాంట్స్ కలెక్షన్స్‌కు వెళ్ళినపుడు సరదాగా పాటలు పాడేవాళ్ళు. మా లెక్చరర్సు కూడ పాడేవాళ్ళు.

జువాలజి ప్రాక్టికల్స్ అంటె చాల గమ్మత్తుగా అనిపించేది. కప్పలు, తొండలు, బొద్దింకలు, డిసెక్షన్ చెయ్యాలంటె కొందరు మొదలు అసహ్యంచుకునేవాళ్ళు. ఆ తరువాత అలవాటై పోయింది.

జనవరి నెలొచ్చింది, అందరు సీరియస్‌గా చదవడం మొదలెట్టారు.

ఎగ్జామ్సు అయిపొయ్యాయి, అందరం సెలవు తీసుకొని వెళ్ళిపొయ్యాం.

అప్పుడు అనిపించేది, కాలేజి జీవితమంటె ఎంతో గమ్మత్తుగా వుంటుంది అని అంటారు. కాని—మాకు ఏమాత్రం ఉత్సాహం అనిపించేది కాదు అప్పుడు.

కాని—,

ఇప్పుడు అనిపిస్తుంది, ఆ రోజులు ఎంత మధురంగా వుండేవి అని, గడచిపోయినవన్నీ మధురంగానే అనిపిస్తాయి.

ఏది ఏమైనా జీవితంలో, కాలేజీ జీవితం అనుభవించాల్సిందే! అందులో కో-ఎద్యుకేషన్ వున్న కాలేజి జీవితం అనుభవిస్తే ఇంకా మంచిది.

